క్లుప్తంగా

తపాలా సేవలు సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న ఐపీవో సందీప్

ఇచ్చోడ: గ్రామీణ ప్రాంతాల ప్రజలు తపాలా సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఐపీవో సందీప్ అన్నారు. శనివారం మండలంలోని అడేగామ(కే)లో డాక్ కమ్యూనిటీ డెవలప్ ప్రోగాం ద్వారా అవగాహన కల్పించారు. తపాలా శాఖ ద్వారా కేంద్ర, రాష్ట్రాలకు సంబంధించిన అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. పథకాలను గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తపాలాశాఖ అధికారులు మునీర్, బీపీఎం పోశాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పరామర్శ

ఇచ్చోడ: మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ క్లాం దయకర్‌రెడ్డి శుక్రవారం గుండెపోటుతో మృతి చెందిన విషయం విదితమే. దీంతో శనివారం ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేశ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.

తాంసి: తాంసి మాజీ జెడ్పీటీసీ తాటిపెల్లి రాజు కుటుంబాన్ని ఎంపీ గోడం నగేశ్ శనివారం పరామర్శించారు. నాలుగు రోజుల క్రితం మాజీ జెడ్పీటీసీ రాజు తల్లి రత్నాబాయి అనారోగ్యంతో మృతి చెందారు. కమట్‌వాడ గ్రామానికి వెళ్లి రత్నాబాయి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఎంపీ వెంట నాయకులు సదానంద్, సుధాకర్ రెడ్డి, వెంకటస్వామి, దేవేందర్, నారాయణ ఉన్నారు.

ఏబీవీపీ నగర కార్యవర్గం



ఎన్నికైన సభ్యులు

ఆదిలాబాద్‌టౌన్: ఏబీవీపీ ఆదిలాబాద్ నగర కార్యవర్గాన్ని శనివారం ఆదిలాబాద్ పట్టణంలో ఎన్నుకున్నారు. కార్యదర్శిగా ఓలెపు కార్తీక్, సంయుక్త కార్యదర్శులుగా అరుణ్, యష్, ఉపాధ్యక్షుడిగా శివసాయి, శ్రీకాంత్, కిరణ్, సోషల్ మీడియా కన్వీనర్‌గా విఘ్నేశ్, ఇన్‌చార్జిగా ఆదిత్య, స్టడీ సర్కిల్ కన్వీనర్‌గా సరోజిత్, నగర హాస్టల్ ఇన్‌చార్జిగా ఉదయ్, ఎస్ఎఫ్‌డీ కన్వీనర్‌గా నిఖిల్, స్పోర్ట్స్ ఇన్‌చార్జిగా మహేశ్, కార్యవర్గ సభ్యులుగా అరుణ్, భార్గవ్, కిరణ్, మనోజ్, అజయ్, కైలాస్, హరీశ్, విశాల్, మహేశ్, సాయి, శంకర్‌లను నియమించారు. ఇందూర్ విభాగ్ కన్వీనర్ శశిధర్, జిల్లా కన్వీనర్ అక్షయ్, తదితరులు పాల్గొన్నారు

ఆర్థికసాయం

తాంసి: మండల కేంద్రానికి చెందిన కోట్రంగి గోదావరి అనారోగ్యంతో బాధపడుతోంది. బాధితురాలి వైద్య ఖర్చుల కోసం మండల కేంద్రానికి చెందిన శివగణేష్ సీడ్స్ షాప్ యాజమాని శ్రీకాంత్ రూ.5వేల ఆర్థిక సాయం శనివారం అందజేశాడు. ఆయన వెంట గ్రామస్తులు గంగారాం, ఆశన్న, శ్రీనివాస్, రవి ఉన్నారు.

'విద్యారంగంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు'

ఎదులాపురం: రాష్ట్ర ప్రభుత్వానికి విద్యారంగంపై చిత్తశుద్ధి లేదని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గేడం కేశవ్ అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయించిన 7.31 శాతం నిధులను చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి విద్యారంగం పట్ల ఉన్న చిత్తశుద్ధి తేటతెల్లం అవుతుందన్నారు. ఇదిలా ఉంటే పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ గుర్తించి ప్రస్తావన లేదన్నారు. విద్యరంగ బడ్జెట్‌ను సవరించాలని డిమాండ్ చేశారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి



మొక్కలు నాటుతున్న ఉపాధ్యాయులు

బోథ్: ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని సామాజిక కార్యకర్త జక్కుల వెంకటేశ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, నాగబూషనం పాఠశాల, శిశుమందిర్ పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్‌టీపీ ప్రసాద్, నాగబూషణం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిశోర్, శిశుమందిర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేందర్ గౌడ్, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో బోనాల పండుగ



ఆదిలాబాద్: పోతురాజుల విన్యాసాలు చేస్తున్న చిన్నారులు



నార్నూర్: బోనాలతో చిన్నారులు



ఆదిలాబాద్: నృత్యం చేస్తున్న చిన్నారులు

ఆదిలాబాద్/ఉట్నూర్‌రూరల్/బోథ్/నార్నూర్: జిల్లా కేంద్రంలో శనివారం పలు ప్రైవేట్ పాఠశాలల్లో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని, బోనాలను తలపై ఎత్తుకున్నారు. తెలంగాణ సాంస్కృతిపై అవగాహన, ప్రశంసా పూర్వకమైన వైఖరిని కలిగించాలనే ఉద్దేశంతో బోనాల పండుగ నిర్వహించినట్లు పాఠశాల నిర్వాహకులు తెలిపారు. అనంతరం చిన్నారులు చేసిన సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి.



ఉట్నూర్‌రూరల్: వేడుకల్లో విద్యార్థులు



బోథ్: విద్యార్థుల వేషధారణ

అన్నదాతలకు సముచిత స్థానం



మాట్లాడుతున్న బోరంచు శ్రీకాంత్‌రెడ్డి

ఎదులాపురం: రాష్ట్ర బడ్జెట్‌లో 25 శాతం నిధులు వ్యవసాయానికి కేటాయించి కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతలకు సముచిత స్థానం కల్పించిందని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రింట్ మీడియా ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. వ్యవసాయానికి తెలంగాణ ప్రభుత్వం పెద్ద పీట వేయడం హర్షించదగ్గ విషయమన్నారు. గత ప్రభుత్వం వాస్తవానికి దూరంగా బడ్జెట్ కేటాయింపులు చేస్తూ రైతులను పట్టించుకోలేదని ఆరోపించారు. దేశంలోనే ఏ ప్రభుత్వం చేయని విధంగా రూ. 2 లక్షల రైతు రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందన్నారు. కార్యక్రమంలో మావల మండల అధ్యక్షుడు ధర్మపురి చంద్రశేఖర్, దామోదర్ రెడ్డి, నవీన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు



పారిశుధ్య పనులు పరిశీలిస్తున్న డీఎల్‌పీవో

ఇంద్రవెల్లి: పారిశుధ్యంపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని ఉట్నూర్ డీఎల్పీవో ప్రభాకర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహించిన పారిశుధ్య పనులను పరిశీలించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గ్రామపంచాయతీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలని సూచించారు. ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎంపీవో సుమీర్ హైమద్, ఈవో సంజీవ్ రావు, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

దోమలు వ్యాప్తి చెందకుండా చర్యలు

ఇచ్చోడ: దోమలు వ్యాప్తి చెందకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు డీఎల్‌పీవో ఫణిందర్‌రావు అన్నారు. శనివారం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని పలు కాలనీలో పర్యటించారు. పంచాయతీ సిబ్బంది ద్వారా దోమల నివారణ మందు స్ప్రే చేయించారు. గత వారం రోజులు నుంచి కురుస్తున్న వర్షాలతో రోడ్లు బురద, వర్షం నీటితో నిండిపోయినట్లు తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజల తమవంతుగా పారిశుధ్య నిర్మూలన కోసం కృషి చేయాలన్నారు. ఆయన వెంట పంచాయతీ ఈవో సూర్యప్రకాశ్, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

కార్గో సేవలు సద్వినియోగం చేసుకోవాలి



ఆర్టీసీ కార్గో సెంటర్‌ను ప్రారంభిస్తున్న సాయన్న

నేరడిగొండ: ఆర్టీసీ కార్గో సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆదిలాబాద్ రీజియన్ సెల్ టీం కె.సాయన్న అన్నారు. నేరడిగొండ మండల కేంద్రంలో శనివారం ఆర్టీసీ కార్గో సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసీ కార్గోలో వేసిన వస్తువులు వేగంగా, భద్రంగా గమ్యస్థానాలకు చేరుకుంటాయన్నారు. నేరడిగొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆర్టీసీ కార్గో సేవలను ప్రయాణికులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆపరేషన్ టీం లీడర్ షేక్ అన్సార్, నిర్మల్ ఆపరేషన్ టీం సభ్యులు కిషోర్ కుమార్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

బీడీ కార్మికులకు జీవనభృతిని స్వాగతిస్తున్నాం



మాట్లాడుతున్న వెంకట్ నారాయణ

ఎదులాపురం: రాష్ట్ర ప్రభుత్వం బీడీ కార్మికులకు ఆగస్టు నుంచి జీవనభృతిని అందించడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) జిల్లా నాయకులు వెంకట్ నారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో శనివారం మాట్లాడారు. బీడీ కార్మికులందరికీ చేయూత పథకం కింద రూ.4 వేల జీవనభృతి ఇస్తామని ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చి, గద్దెనెక్కి ఆరు నెలలు గడిచినా పథకాన్ని అమలు చేయలేదన్నారు.మంత్రి సీతక్క ఆగస్టు నుంచి జీవనభృతి ఇస్తామని ప్రకటించారని, దీనిని తమ యూనియన్ స్వాగతిస్తోందన్నారు. ఇందులో నాయకులు గౌరాల సుభాష్, దుర్గం కళావతి, గంగమ్మ, తారాబాయి, తౌఫీక్ పాల్గొన్నారు.

అక్రమాలు అరికట్టేందుకే సామాజిక తనిఖీ



మాట్లాడుతున్న అడిషనల్ డీఆర్‌డీవో కుటుంబరావు

తలమడుగు: ఉపాధిహామీ పథకంలో అక్రమాలను అరికట్టేందుకే ప్రతీ సంవత్సరం సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నామని అడిషనల్ డీఆర్‌డీవో కుటుంబరావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతువేదికలో సామాజిక తనిఖీ నిర్వహించారు. 2023 ఏప్రిల్ 1 నుంచి 31 మార్చి 2024 వరకు మండలంలోని 28 గ్రామ పంచాయతీలో రూ. 2 కోట్ల 2 లక్షల 12 వేల నిధులు పనుల కోసం వినియోగించడం జరిగిందన్నారు. పని ప్రదేశాల్లో పనులను పరిశీలించి కూలీల వివరాలను తెలుసుకోవడం జరిగిందన్నారు. కొన్ని గ్రామాల్లో ఉపాధిహామీ సిబ్బంది నిధులను దుర్వినియోగం చేసినట్లు వెలుగులోకి వచ్చాయన్నారు. నిధులు దుర్వినియోగం చేసిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకో వడం జరుగుతుందన్నారు. ఏపీవో కృష్ణారావు, శ్రీనివాస్, ఎంపీడీవో చంద్రశేఖర్, రమాకాంత్, ఏపీవో మేఘమాల, రంజిత్ కుమార్ పాల్గొన్నారు.

'సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన చేస్తాం'



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

సిరికొండ: మండలంలోని సమస్యలు పరిష్కరించకుంటే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని బీజేపీ నాయకులు అన్నారు. శనివారం మండల కేంద్రంలో బీజేపీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు బోయిన్‌వాడ్ అమోల్ మాట్లాడుతూ.. గిరిజన గ్రామాలకు బీటీరోడ్లు, ప్రభుత్వ కార్యాలయాలకు భవనాలు, జూనియర్ కళాశాల మంజూరు చేయాలని కోరుతతూ.. తీర్మానం చేశారు.

బోథ్ జూనియర్ సివిల్ కోర్టు ఏజీపీగా శంకర్

బోథ్: బోథ్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా న్యాయవాది పంద్రం శంకర్ నియమితులయ్యారు. ఈమేరకు తెలంగాణ హైకోర్టు నుంచి నియమాక ఉత్తర్వులు వెలువడ్డాయి. ఉత్తర్వులను శనివారం బోథ్ జూనియర్ సివిల్ కోర్టు సూపరింటెండెంట్ చంద్రశేఖర్ రెడ్డి పంద్రం శంకర్‌కు అందజేశారు.

సన్మానం

ఎదులాపురం: నాయీబ్రాహ్మణ సంఘం పట్టణ అధ్యక్షుడిగా ఎన్నికైన సోమగిరి వెంకటేశ్, సంఘ నాయకులు బోగిగాం శ్రీకాంత్‌ను యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. ఇందులో యువజన సంఘాల సమితి జిల్లా అధ్యక్షుడు బాలశంకర్ కృష్ణ, పట్టణ అధ్యక్షుడు ఉరే గణేష్, సమన్వయ కర్తలు దొంతుల ప్రవీణ్, సోమగిరి రవి, నాయి, పాసపుల రాజు, అర్షత్ ఖాన్, అబ్దుల్ అజీజ్, పరమేశ్వర్, కలీం, గణేష్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

తలమడుగు: విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలని జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి సౌజన్య అన్నారు. శనివారం జిల్లా న్యాయ సేవాధికారత సంస్థ ఆధ్వర్యంలో కజ్జర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతీ విద్యార్థి చట్టాలు, హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ దాసరి, గంగారాం, అరుగుల అశోక్, ఉమేష్ రావు డోలే, స్వామి, కృష్ణరావు, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి



వంతెనను పరిశీలిస్తున్న తహసీల్దార్

తలమడుగు: భారీ వర్షాలతో లో లెవెల్ వంతెనల వద్ద అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ రాజ్‌మోహన్ అన్నారు. శనివారం మండలంలోని ఆయా గ్రామాల సమీపంలోని లోలెవల్ వంతెనలను పరిశీలించారు. వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహించే అవకాశం ఉన్నందున వాటిని దాటే ప్రయత్నం చేయవద్దన్నారు. అతి పురాతనమైన ఇళ్లల్లో నివసించేవారు జాగ్రత్తగా ఉండాలన్నారు. భారీ వర్షాలతో ఇలాంటి ప్రమాద సంభవించిన వెంటనే అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఇందులో డీటీ ప్రభాకర్, సీనియర్ అసిస్టెంట్, సిబ్బంది పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

నార్నూర్: మండలంలోని నాగల్‌కొండ గ్రామానికి చెందిన కుర్సెంగా సీతారాం ఇల్లు రెండు రోజుల క్రితం భారీ వర్షానికి కూలింది. శనివారం ఎలిజబెత్ స్మరక గ్రంథాలయ వ్యవస్థాపకుడు దుర్వా సంతోష్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. నిత్యావసర సరుకులతో పాటు బట్టలు, ఆర్థిక సాయం అందజేశారు. ఆయనతో పాటు వెంకటేశ్ గౌడ్, ఆత్రం లక్ష్మణ్, మెస్రం విజయ్ కుమార్ ఉన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న కిరణ్

ఇచ్చోడ: ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కారించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కిరణ్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో కార్మికులతో నిర్వహించిన సమవేశంలో మాట్లాడారు. గత కొన్నెళ్ల నుంచి పంచాయతీ, ఆశ, ఐకేపీలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం కింద నెలకు రూ. 26 వేలు చెల్లించాలని కోరారు. కార్మికులకు ఉద్యోగ భద్రత, పెన్షన్ లాంటి సౌకర్యాలు అందచేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ పవార్ జితేందర్, అధ్యక్షుడు బొజ్జు, కార్యదర్శి అశోక్, యూసుఫ్, రవీ, సుభాష్ పాల్గొన్నారు.

కలుషిత నీరే దిక్కు



చేతిపంపు వద్ద గిరిజన మహిళలు

- అనారోగ్యం బారిన బొడ్డిగూడ కొలాం గిరిజనులు
- పట్టించుకోని అధికారులు

ఇంద్రవెల్లి: ఇంద్రవెల్లి మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని బొడ్డిగూడ కొలాం గిరిజనులు తాగునీటికి తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. గ్రామానికి మిషన్ భగీరథ నీరు రాక.. చేతిపంపులు పని చేయక చెక్‌డ్యాం దగ్గరున్న చేతిపంపు నుంచి కాలుషిత నీటిని తీసుకువచ్చి తాగుతున్నారు. దీంతో గ్రామస్తులు అనారోగ్యం భారిన పడుతున్నారు. వర్షాకాలంలో చిన్న వాగు వరద ఉధృతితో ప్రవహిస్తే చేతిపంపు నీటిని తీసుకువచ్చేందుకు ఇబ్బందులు తప్పడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని మండల అధికారులకు తెలియజేసినా.. ఎవరూ పట్టించుకోవడం లేదని గిరిజనులు ఆరోపిస్తున్నారు. అధికారులు కొలాం గిరిజన గ్రామాల అభివృద్ధిపై నిర్లక్ష్యం చేస్తున్నారని, అత్యంత వెనుకబడి ఉన్న కొలాం గిరిజన గ్రామాలకు ప్రత్యేక నిధుల ద్వారా అభివృద్ధి చేస్తామని అధికారులు చెబుతున్నా.. ఆచరణలో అమలు కావడం లేదు. ఇప్పటికైనా ఐటీడీఏ అధికారులు దృష్టి సారించి బొడ్డిగూడ కొలాం గిరిజనులకు తాగునీటి సమస్యల లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థుల భవిష్యత్‌తో చెలగాటం ఆడొద్దు



మాట్లాడుతున్న నాయకులు

ఎదులాపురం: యూనివర్సిటీలు విద్యార్థుల భవిష్యత్‌తో చెలగాటం ఆడొద్దని స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఐవో) రాష్ట్ర నాయకులు తాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రింట్ మీడియా ప్రెస్‌క్లబ్‌లో శనివారం మాట్లాడారు. ప్రభుత్వ డిగ్రీ ఆర్ట్స్ కళాశాలలో చదువుతున్న 15 మంది విద్యార్థులు గత మే 21న విద్యార్థి డిగ్రీ కళాశాలలో 6వ సెమిస్టర్ గ్లోబల్ పాలిటిక్స్ పరీక్షను రాశారన్నారు. పరీక్ష పత్రాలను కళాశాల యాజమాన్యం యూనివర్సిటీకి పంపినప్పటికీ రిజల్ట్స్‌లో విద్యార్థులు పరీక్షకు గైర్హాజరైనట్లు వచ్చిందన్నారు. విద్యార్థులతో యూనివర్సిటీ అధికారులను కలవగా, సాయంత్రం వరకు సమస్యను పరిష్కరించినట్లు ఎస్ఐవో ప్రతినిధి తెలిపారు. ఇలాంటివి పునరావృతం కాకుండా యూనివర్సిటీలు జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఇన్మేసర్ ఆలం, ఫైజల్‌ఖాన్, కరీం, వాజిద్ పాల్గొన్నారు.

మార్కగూడలో వైద్యశిబిరం



వైద్యపరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

తాంసి: భీంపూర్ మండలంలోని మార్కగూడలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. భీంపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గ్రామస్తులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం సిబ్బంది గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేశారు.వ్యాధులతో బాధపడుతున్న వారికి మందులు అందజేసి, ఆరోగ్య జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో హెచ్ఈవో జ్ఞానేశ్వర్, ఏఎన్ఎం జానాబాయ్, ఆశ కార్యకర్త అంజలి, సునీత, అంగన్‌వాడీ కార్యకర్త మీరాబాయి పాల్గొన్నారు.

జైనథ్: మండలంలోని అడ గ్రామంలో జైనథ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా మెడికల్ ఆఫీసర్ నైనత సిబ్బందితో కలిసి ఇంటింటికి తిరుగుతూ.. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఖాళీ స్థలాలు, టైర్లు, నీటి తొట్టిల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, దోమల వ్యాప్తిని అరికట్టాలన్నారు. అనంతరం గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేశారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం గురించి అడిగి తెలుసుకున్నారు.

'మంత్రి పదవి అడగడం సిగ్గుచేటు'



మాట్లాడుతున్న సెడ్మకి రామారావు

ఉట్నూర్‌రూరల్: తెలంగాణ రాష్ట్రంలో లంబాడాలు అక్రమంగా గిరిజన రిజర్వేషన్లు అనుభవిస్తున్నారని, వారిని ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తుంటే మరోవైపు రాష్ట్రమంత్రి వర్గంలో లంబాడాలకు మంత్రి పదవి కావాలని అడగడం సిగ్గుచేటని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి సెడ్మకి రామారావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రెస్‌భవన్‌లో మాట్లాడారు. 2003లో వేలల్లో ఉన్న లంబాడా జనాభా ప్రస్తుతం 40 లక్షలకు ఎలా పెరిగిందో సమాధానం చెప్పాలన్నారు. విచ్చలవిడిగా వలస వచ్చి ఆదివాసీల రేషన్ మీద, సంస్కృతి మీద, భూముల మీద, దేవుళ్ల మీద దాడులు చేస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో నాయకులు కుమ్ర జైతు, పూసం, అర్క ఉమేశ్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మను దహనం చేస్తున్నకాంగ్రెస్ నాయకులు

బోథ్: ఇటీవల పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించలేదని నిరసిస్తూ.. బోథ్ మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏపీ విభజన చట్టం ప్రకారం తెలంగాణకు కేటాయించాల్సిన నిధులు, కల్పించాల్సిన సౌకర్యాలు, ఇవ్వాల్సిన ప్రాజెక్టులను ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం పక్షపాత వైఖరి అవలభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్‌లు గొర్ల రాజు యాదవ్, చట్ల ఉమేష్, అబ్రార్, భోజన్న, అబూద్, మహమ్మద్, రహీమోద్దిన్, షేక్ షాకీర్, హసీబ్, నారాయణ, చెట్లపెల్లి అనిల్, కసిరె పోతన్న, విజయ్ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.